# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 107 | వరంగల్ | ఆదివారం, 04 జనవరి 2026 | పేజీలు : 02


## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు



**పాలకుర్తి వాణి, జనగామ:** రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జనగామ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో లారీ, క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డిఎంహెచ్ ఓ మల్లికార్జున్, జిల్లా ఆర్టిఏ మెంబర్ అభి గౌడ్, ఏఎంవిఐలు మహేష్ గౌడ్, శ్వేత పాల్గొన్నారు.



## డీసీసీ కమిటీ కోసం దరఖాస్తుల స్వీకరణ

**పాలకుర్తి వాణి, జనగామ:** జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా, ఏఐసీసీ టీపీసీసీ ఆదేశాల మేరకు ఆదివారం టీపీసీసీ అబ్జర్వర్స్ జనగామ డీసీసీ కమిటీకి సంబంధించిన అప్లికేషన్లను జనగామలో NMR Gardens,లో స్వీకరిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ తెలిపారు.

# కొండగట్టు అంజన్న సన్నిధిలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

- కొండగట్టులో వాయుపుత్ర సదన్ ధర్మశాల నిర్మాణానికి శంకుస్థాపన


**పాలకుర్తి వాణి, జగిత్యాల :** జగిత్యాల జిల్లా కొండగట్టులో అంజన్న సన్నిధిని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దర్శించారు. ఆయనకు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఘన స్వాగతం పలికారు. అనంతరం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో సుమారు రూ.35.19 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వాయుపుత్ర సదన్ 100 గదుల ధర్మశాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్మశాల నిర్మాణం ద్వారా భక్తులకు మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయని పలువురు తెలిపారు., ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, టీటీడీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# సీఎంఆర్ సేకరణ కేంద్రం ప్రారంభం

**పాలకుర్తి వాణి, జనగామ:** 202526 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ (Custom Milled Rice) సేకరణ ప్రక్రియను AMC గోదాం ఘన్‌పూర్ స్టేషన్‌లో శనివారం అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోమ్ ప్రారంభించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లింగ్ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నాణ్యమైన బియ్యాన్ని (CMR) సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కు అప్పగించాలని మిల్లర్ల ను ఆదేశించారు. వెంకన్న RDO ఘన్‌పూర్ స్టేషన్, తహశీల్దార్, ఘన్‌పూర్ స్టేషన్, DTలు, SWC మేనేజర్, AMC చైర్మన్లు, రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేత డిటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**పాలకుర్తి వాణి, జనగామ :** డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాని, జిల్లా విద్యా శాఖాధికారి పింకేష్‌కుమార్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. డి. షరీఫ్, ఇప్ప రాంరెడ్డి, జిల్లా కమిటి సభ్యులు ఎం. యాదయ్య, బి. చొక్కయ్య, బి. శివరాం, టి. శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి. కళావతి, ఎం. శ్రీనివాసా చారి, వివిధ మండలాల బాధ్యులు సివాస రెడ్డి, అప్సర్, ఆంజనేయులు, నాగేందర్, దిలీప్ రెడ్డి, నాగరాజు, సీనియర్ సభ్యులు జగ్గారెడ్డి, స్టీఫెన్, ధర్మయ్య, రాజనర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# బీఆర్ఎస్ నుంచి పలువురు సస్పెన్షన్


**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ప్రత్యక్షంగా ప్రచారం చేసిన పోచంపల్లికి చెందిన సుదగాని మనోహర్, కుందూరు వరప్రసాద్ రెడ్డి, రాసాలను సస్పెండ్ చేసినట్లు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు తెలిపారు. ఈ విషయాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు తెలియపరచినట్లు ఆయన పేర్కొన్నారు.



# శివాలయంలో విగ్రహాలు ధ్వంసం

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం, చిన్నమాడుర్ గ్రామంలో కొలిపాక లక్ష్మీనారాయణ శనివారం తెల్లవారుజామున శివాలయంలోకి అక్రమంగా ప్రవేశించి హిందు దేవతలను దూషిస్తూ శివాలయంలోని సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం,శ్రీకృష్ణుని విగ్రహం,నందీశ్వర విగ్రహం,కుజుడి విగ్రహం,గణపతి విగ్రహం,పార్వతీదేవి విగ్రహం,నాగ ప్రతిమలు,అష్టోత్తర శత లింగం వీటితోపాటు మైక్ సిస్టం,కరెంటు మోటర్ మొదలగునవి ధ్వంసం చేశారని గ్రామస్తులు చెప్పారు. గ్రామ ప్రజలు,బజరంగ్దళ్ విశ్వహిందూ నాయకుల సమక్షంలో తానే చేసినట్టు అంగీకరించారు. నిందితులను హి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని దేవరుప్పుల పోలీస్ స్టేషన్లో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.





# సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు




**పాలకుర్తి వాణి, నర్మెట్ట :** నర్మేట మండలంలోని హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో సావిత్ర , నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ లకు ఘనంగా సత్కరించారు.ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడల రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పండుగ జ్యోతి రమేష్, ఉపసర్పంచ్ మూల కిరణ్ గౌడ్ మాట్లాడారు. అనంతరం నూతన సర్పంచ్ పండుగ జ్యోతి రమేష్, ఉపసర్పంచ్ మూల కిరణ్ గౌడ్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దూసరి కీర్తన, ఉపాధ్యాయులు తుమ్మ ఆరోగ్యమ్మ, పి విద్యావతి అంగన్వాడి టీచర్లు సంధ్య, మమత, మహిళా పొదుపు సంఘాల సీఏ పిన్నింటి కవిత,ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మోడల్ మార్కెట్ నిర్మాణపనుల పరిశీలన

**పాలకుర్తి వాణి, జనగామ:** జనగామ మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్న మోడల్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ తుది పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ శనివారం పరిశీలించారు. మార్కెట్ భవన నిర్మాణ నాణ్యత, అంతర్గత వసతులు, షాపుల ఏర్పాటు, పారిశుధ్య సదుపాయాలు, తాగునీటి వసతి, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సదుపాయాలు, వ్యర్థాల నిర్వహణతో పాటు ప్రజలకు సౌకర్యవంతంగా వినియోగించేలా చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు.



# సీసీ ఉద్యోగుల కొత్త కమిటీ ఏర్పాటు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జిల్లా సీసీ ఉద్యోగుల కొత్త కమిటీ ఏర్పాటు అయింది. అధ్యక్షులుగా కారుపోతుల వెంకటేశ్వర్లు,కార్యదర్శిగా నంగునూరు సదానందం, కోశాధికారిగా రమాదేవి, ఉపాధ్యక్షులుగా తూముకుంట్ల కవిత, ఉమాదేవి, సహదేవు, సహాయ కార్యదర్శులుగా నర్ర శ్రీకాంత్ రెడ్డి, గోర గళ్ళ శంకర్, అంకాల సోమనారాయణ, కార్యవర్గ సభ్యులుగా బానోతు రాములు, మెరుగు నర్సింగం, కాకర్ల వెంకన్న, ఖరీదుల రజిని ఎన్నికయ్యారు. అడిషనల్ DRDO నూరుద్దీన్, జాక్ కన్వీనర్ మాదారపు రవి, జిల్లా అధికారులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. నూరుద్దీన్ మాట్లాడుతూ.. యూనియన్ పట్ల అంకితభావంతో పనిచేసి అన్ని విషయాలలో ఉద్యోగులకు అండగా ఉండాలని సూచించారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341